
https://vijayamdaily.com
విజయం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం / ఏప్రిల్ 05 / 2023
https://vijayamdaily.com



# శ్రీనన్నకు జన నీరాజనం..

## రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ...

- రాబోయే ఎన్నికలలో అద్భుతం జరిగే అవకాశం..
- ఇల్లెందు నియోజకవర్గంలో మారుతున్న సమీకరణాలు



(తమ్మిశెట్టి, ఇల్లెందు-విజయం న్యూస్)
మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇల్లెందు నియోజకవర్గంలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది. ఇటీవల పలుమార్లు పలు కుటుంబాలను వారు పరామర్శించారు. ఎక్కడికి వెళ్లిన శ్రీనన్న,కోరం అంటూ జనాలు జేజేలు కొడుతున్నారు. వచ్చే ఎన్నికలలో వీరిద్దరూ అద్భుతం సృష్టించే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంపై

**విజయం ప్రత్యేక కథనం...**

ఇల్లెందు నియోజకవర్గం పోరాటాలకు పుట్టినిల్లు గడిచిన 70 సంవత్సరాలలో కమ్యూనిస్టు, సిపిఐ (ఎంఎల్), టిడిపి, కాంగ్రెస్ గెలిచిన చరిత్ర ఉంది. రాష్ట్రమంతా ఒక ఎత్తు అయితే ఇల్లెందు మరో ఎత్తు. రాజకీయ సమీకరణాలని మారుతుంటాయి. రాష్ట్రంలో అధికార పార్టీకి ఇల్లెందులో ఎప్పుడు ప్రతిపక్షమే ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇటీవల అభివృద్ధి కొరకు కోరం టిఆర్ఎస్‌కి వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఎమ్మెల్యే కూడా టిఆర్ఎస్‌లో ఉన్నారు. ఇల్లెందు ప్రత్యేకత ఏమిటంటే కాంగ్రెస్‌కు కంచుకోట.



## జగ్జీవన్ రామ్ జీవితం మనకు ఆదర్శం..

- బాబు స్ఫూర్తితోనే పేదలు, వెనుకబడిన వర్గాలు, గిరిజన, దళిత వర్గాల అభ్యున్నతికై అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం
- నేడు వారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ

(ఖమ్మం -విజయం న్యూస్)
దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, సమాజ హితం కోసం వారు చేసిన సేవలు మహోన్నతమైనవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడారు. బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి

## పంట నష్టాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడిన కలెక్టర్**



**ఖమ్మం/కొణిజర్ల/చింతకాని, ఏప్రిల్ 4(విజయం న్యూస్):**
క్షేత్ర స్థాయిలో పంట నష్టం సర్వే లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కొణిజర్ల మండలం పల్లిపాడు, చింతకాని మండలం నాగిలిగొండ గ్రామాల్లో పర్యటించి, పంట నష్టాన్ని, క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇటీవల ఆకాల వర్షాలు, వడగళ్ల వాన, ఈదురు గాలులతో జిల్లాలో జరిగిన పంట నష్టం పై ప్రాథమిక నివేదిక ననుసరించి రైతు వారీగా పంట నష్టం వివరాలు అంచనా వేసి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టం వివరాలపై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సర్వే చేపట్టి నివేదిక సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతు వారీగా, కౌలు రైతు వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని, సర్వేలో గుర్తించిన అంశాలను నిర్ణిత ప్రొఫార్మాలలో బ్యాంక్ అకౌంట్



## రాజకీయ కుట్రలో భాగమే రాహుల్ గాంధీపై అనర్హత వేటు..

**బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తోంది**

**ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్రపతి, ప్రధానికి పోస్టుకార్డులు పంపిన కాంగ్రెస్ నేతలు**

**కూసుమంచి, ఏప్రిల్ 4(విజయం న్యూస్):**
రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక బీజేపీ పార్టీ రాజకీయ కుట్రలో భాగమే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసిందని, తద్వారా బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాహుల్ గాంధీ పై పార్లమెంట్ లో వేసిన అనర్హత వేటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, ఎన్ఎస్ యూఐ మండల కన్వీనర్ బానోతు హరినాథ్, కూసుమంచి మండల కార్యకర్తల ఆధ్వర్యంలో

## పది పరీక్షల విషయంలో అప్రమత్తంగా ఉండండి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు సూచించిన విద్యాశాఖ మంత్రి**

**ఖమ్మం, ఏప్రిల్ 4(విజయం న్యూస్):**
రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలో ప్రశ్న పత్రాల లీకేజీ సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండు రోజులుగా 10వ తరగతి ప్రశ్నా పత్రాలు లీకేజీ కావడం పట్ల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్,ఎస్పీలు అప్రమత్తం కావాలని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి సంఘటన



పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు తీసుకోంటూ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణ లో దాదాపు 57 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని, ఒకరిద్దరు చేసిన తప్పిదాలతో పిల్లలు, తల్లి దండ్రులు ఆందోళనకు గురవుతున్నారని మంత్రి తెలిపారు. పరీక్ష ప్రారంభించిన తర్వాత పేపర్ బయటకు వచ్చిందని, దీని వల్ల ప్రభుత్వానికి అనవసరంగా చెడ్డ పేరు వస్తుందని మంత్రి తెలిపారు.

# శ్రీనన్నకు జన నీరాజనం..

**మొదటి పేజీ తరువాయి..**

పునర్విభజికరణలో గుండాల,కారేపల్లి మండలాలు లేకపోవడంతో కాంగ్రెస్ కంచుకోటగా మారింది. కామేపల్లి మండలం కలవడం ప్రత్యేక సంతరించుకుంది. కాంగ్రెస్ కు 30 శాతం ఓటు బ్యాంకు ఇల్లందు నియోజకవర్గంలో ఉన్నది అనేది స్పష్టం అవుతుంది.మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య జోడి దూసుకెళ్తోంది. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలకు దగ్గరవుతున్నారు.కోరం కనకయ్యకు రోజురోజుకు ప్రజాదారణ పెరుగుతుంది. మాజీ ఎంపీ పొంగులేటికి శ్రీనన్నగా ముద్రపడేసింది.వారిద్దరు వస్తే ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏ కార్యక్రమమైన విజయవంతం చేస్తున్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చేటప్పుడు కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ కలయికను ప్రజలు చూసి సంబరపడిపోతున్నారు.వచ్చే ఎన్నికలలో ఇల్లెందు నియోజకవర్గంలో అద్భుతం జరిగే అవకాశం ఉంది.ఎవరు ఏమిటనేది పక్కకు పెడితే శ్రీనన్న,కోరం కనకయ్యల కాంబినేషన్ బాగుంటుందని చెప్తున్నారు.ఈ నేపథ్యంలోనే కోరం కనకయ్య అన్ని మండలాలను తిరుగుతూ గ్రామలాను జల్లడ పడుతున్నారు.

**లోపాయికారిక కమిటీలు..**

ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా లోపాయికారిక కమిటీలు వేస్తున్నారు. శ్రీనివాస్ రెడ్డి,కోరం కనకయ్య ల అభిమానులు,అనుచరులు మండలం,గ్రామానికి మున్సిపాలిటీ తదితర వార్డులకు కమిటీలు వేస్తున్నారు.అవసరమైతే బరిలో నిలిచి గెలిచేందుకు సిద్దమయ్యారు.ఇది ఇలా ఉంటే శ్రీనివాస్ రెడ్డి,కోరం కనకయ్య అభిమానులు స్వచ్ఛందంగా కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తుంది.గార్ల,బయ్యారం, కామేపల్లి మండలంలో ఇప్పటికే కొన్ని కార్యక్రమాలు నిర్వహించినట్లు సమాచారం.

**రంగంలోకి మడత...**

వీరిద్దరి కాంబినేషన్‌కి మడత వ్యూహ కర్తగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. మున్సిపాలిటీలోని 24 వార్డులలో ఆయన కనుసనల్లోనే కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.అదే విధంగా మడత రంగ ప్రవేశం చేస్తే రాజకీయ సమీకరణలు పూర్తిగా మారే అవకాశాలున్నాయి.ఇల్లందు ముఖచిత్రాన్ని మార్చే సామర్థ్యం మడత కు ఉంది. ఇల్లందు పట్టణ,మండలంతో పాటు మిగతా నాలుగు మండలాల్లో మడతకు లేని పరిచయం అంటూ లేదు.ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలుస్తూ పలకరిస్తుంటాడు.చాలా మందికి తన వంతు సహాయం అందిస్తున్నాడు.ఓడిన,గెలిచిన ప్రజల్లోనే ఉంటానంటూ ఇప్పటికే సంకేతాలు ఇచ్చాడు. అదే విధంగా కోరం,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ ప్రజలను పలకరిస్తున్నారు.అన్న తమ్ముడు అంటూ పేరు పెట్టి పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు.గ్రామాల్లో వీరి ముగ్గురి కాంబినేషన్ పై పలు చర్చలు జరుగుతున్నాయి.ఈ మూడు స్తంభాలు ఏకమైతే ఇల్లెందు వన్ సైడ్ అని ప్రచారం జరుగుతుంది.రాబోయే ఎన్నికల్లో ఏం జరుగుతుందో వేచి చూద్దాం.



## రాజకీయ కుట్రలో భాగమే రాహుల్ గాంధీపై అనర్హత వేటు..

**మొదటి పేజీ తరువాయి..**

కూసుమంచి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ సమీపంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ.హాఫీజుద్దిన్, మధిర ఇంచార్జ్ అంజయ్య, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ శరత్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు పీర్యానాయక్ హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్రపతి, ప్రధానిని కోరారు. రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం కావాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, కచ్చితంగా రాష్ట్రపతి స్పందించి రాహుల్ పై విధించిన సభ్యత్వ రద్దుపై ప్రకటన చేయాలని, సభ్యత్వాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెల్లంకొండ కిరణ్ కుమార్, చిలకబత్తిని రామారావు, గుగులోతు బాబు నాయక్, సైదులు నాయక్, రాజేష్, నర్సయ్య, హాలావత్ చందర్ నాయక్ తదితరులు హాజరైయ్యారు.

## పదోతరగతి పరీక్షలను పరిశీలించిన కలెక్టర్

### - పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం



ఖమ్మం, ఏప్రిల్ 4(విజయం న్యూస్):

పదో తరగతి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్, ఎన్.ఎస్.సి. కాలనీ ప్రభుత్వ హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పరీక్షల నిర్వహణకు కల్పించిన మౌళిక వసతులు పరిశీలించారు. విద్యార్థులు పరీక్షా వ్రాయు విధానము, సరళిని పరిశీలించారు. పరీక్ష కు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా పర్యవేక్షించాలని ఇన్విజిలెటర్స్‌ను ఆదేశించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రంలోకి చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని, ఇది ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని అన్నారు.

## జగ్జీవన్ రామ్ జీవితం మనకు ఆదర్శం..

**మొదటి పేజీ తరువాయి..**

**సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను మంత్రి పువ్వాడ స్మరించుకున్నారు.** దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. బాబూజీ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం పేదలు, వెనుకబడిన వర్గాలు, గిరిజన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం దేశం మునుపెన్నడూ ఎరుగని రీతిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. దేశమే ఆశ్చర్యపోయే రీతిలో ఫలితాలు సాధిస్తున్నదని, పలు పథకాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేస్తూ, సామాజికంగా ఆర్థికంగా వివక్షకు గురైన దళితుల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు. దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళిత సంక్షేమ మోడల్‌గా, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి..**

వివరాలతో సహా పొందుపరచాలని అన్నారు. పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి నష్ట పరిహారంకు మంజూరు కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ఎన్ని ఎకరాలు సాగు చేసింది, పంట ఎన్ని రోజులయింది, ఎంత మేర నష్టం జరిగింది అడిగి తెలుసుకున్నారు. కౌలు రైతులకు నేరుగా వారి ఖాతాల్లోనే పరిహారం అందుతుందని అన్నారు. ఇప్పటి వరకు 8,958 రైతులకు సంబం 10,716.05 ఎకరాల సర్వే పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. గింజ పూర్తిగా తయారవలేదని, ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది, అకాల విపత్తుతో దిగుబడి 15 క్వింటాళ్ల మేర మాత్రమే వస్తుందని రైతులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా మండల ప్రత్యేక అధికారులు సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, మండల తహశీల్దార్లు సైదులు, మంగీలాల్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏ.డి. బాబు రావు, మండల వ్యవసాయ అధికారి నాగయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల విషయంలో అప్రమత్తంగా ఉండండి

**మొదటి పేజీ తరువాయి..**

పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో అత్యంత కఠినంగా 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సెక్యూరిటీ టైట్ చేయాలని, పరీక్షా కేంద్రాల లోపలికి ఎవరికి సెల్ ఫోన్ లను అనుమతించ రాదని, జిల్లా కలెక్టర్ లు, తహసిల్దార్ లు సైతం సెల్ ఫోన్ తీసుకోని వెళ్ళవద్దని తెలిపారు. 10వ తరగతి జవాబు పత్రాల రవాణా సమయంలో స్థానిక పోస్టల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. మిగిలిన 4 పరీక్షలు సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పోలీసుల ఆధ్వర్యంలో అదనపు పేట్రోలింగ్ చేయాలని, క్షేత్రస్థాయి వరకు ఎక్కడా అలసత్వం జర్గకుండా అప్రమత్తం వహించాలని తెలిపారు. ప్రశ్న పత్రాల లీకేజీ లకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల పై అత్యంత కఠినంగా శిక్షిస్తామని, విద్యా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులను సర్వీస్ నుంచి తోలగించడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్, డిఇఓ సహా ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతించడం లేదని తెలిపారు. వైద్య శిబిరం నిర్వహిస్తున్న, వైద్య సిబ్బందిని తనిఖీలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శి, మునిసిపల్ సిబ్బంది తో పరీక్షా కేంద్రం పరిసరాల్లో అప్రమత్తంగా ఉంటున్నట్లు, ఎంపీడీఓ, తహసిల్దార్లు పరీక్షా కేంద్రాల సందర్శన చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, పటిష్టమైన బందోబస్తు చేపడుతున్నట్లు, ఓపెన్ ఏరియా ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నట్లు తెలిపారు. పేపర్ల రవాణాకు గట్టి బందోబస్తు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ, అదనపు డిసిపి ఏ.ఎస్.సి. బోస్, ఎసిపిలు గణేష్, బస్వా రెడ్డి, రెహ్మాన్, ప్రసన్నకుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఎప్పుడు చేస్తారు

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ చంద్రకళ



(ఖమ్మం -విజయం న్యూస్)

రుణమాఫి చేయకుండా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టినదని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ భూక్యా చంద్రకళ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అన్నారు. సోమవారం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో వారు మాట్లాడుతూ..రాహుల్ పై అనర్హత వేటు వేసిన బిజేపి ప్రభూత్వాన్ని ఇంటికి పంపాలని,దేశ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ గోంతు నోక్కి ఆయనను నిర్భందించడం ఎవరి తరం కాదని,ధరణీ లాంటి పథకాలను తీసుకువచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ,రుణమాఫి చేస్తానని మాటతప్పిన కెసీఆర్‌లా కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 2లక్షల రైతు రుణమాఫి చేస్తామాని, ధరణి రైతుల పాలిట శాపంగా మారిందని.రైతు పండించిన పంటకు కాంగ్రెస్ మద్దతు ధర కల్పిస్తదని రైతు క్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్వేయమని, కిసాన్ కాంగ్రెస్ ని గ్రామీణ ప్రాంతాల నుంచి బలోపేతం చేయాలని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కిసాన్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు,ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకురాలు ధారావత్ రాణి, మండలం కిసాన్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్,శీలం బ్రహ్మ రెడ్డి,కోంపెల్లి మహేష్,ఎర్రి కిష్టారావు,కోటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా బెల్లంకొండ శరత్



(కూసుమంచి-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి చెందిన బెల్లంకొండ శరత్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు నేషనల్ హెడ్ మను జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంకొండ శరత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, ఇంచార్జీ కృష్ణ ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డికి, సోషల్ మీడియా హెడ్ ప్రశాంత్ కి, రేష్మాకి తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పచెప్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా వేదిక ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తెలియజేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బెల్లంకొండ శరత్ నియామకాన్ని మండల కాంగ్రెస్ నాయకులు హఫీజ్, మట్టి గురవయ్య, అంజయ్య, దాసరి వెంకన్న, సూర్యనారాయణ రెడ్డి, కనకం మైసయ్య, కొండ శ్రీను, వినోద, గుండా భూపాల్ రెడ్డి, బండారుపల్లి శీను, బెల్లంకొండ కిరణ్, సైదా, హరినాథ్, రాజేష్ తదితరులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర కన్వీనర్‌గా బెల్లంకొండ శరత్ కు రావడం సంతోషంగా ఉంది అనీ అన్నారు. రానున్న రోజుల్లో మంచి పదవిలో ఉండాలని కోరుకున్నారు.

# 32వ డివిజన్‌లో కంటివెలుగును ప్రారంభించిన మేయర్

(ఖమ్మం కార్పోరేషన్-విజయం న్యూస్)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలు మేరకు మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 32 వ డివిజన్ జమలాపురం పార్క్ నందు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి కంట వెలుగుకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం ఉచితంగా అందించే కళ్లద్దాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దోన్ వాన్ సరస్వతి రవి నాయక్,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు,నాయకులు,మహిళలు, కంటి వెలుగు వైద్య సిబ్బంది,అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

(ఖమ్మం క్రైం -విజయం న్యూస్)

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మంగళవారం సందర్శించారు.పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని రిక్కబజార్,ఎస్ఎఫ్ఎస్ పాఠశాలల్లో ట్రైనీ ప్రొబిషనర్ ఐపిఎస్ అధికారి అవినాష్ కుమార్ తో కలసి సందర్శించిన పోలీస్ కమిషనర్ పరీక్షా కేంద్రాలలో బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు. నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ.. పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా మొబైల్ ఫోన్ లను తీసుకొని రాకుండా చూడాలన్నారు. ఎండ తీవ్రత వల్ల విద్యార్థులు ఎవరు కూడా ఇబ్బందులకు గురికాకుండా పరీక్షా కేంద్రాల వద్ద తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఎక్కడ కూడా ట్రాఫిక్ అంతరాయం, సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టౌన్ ఏసీపీ గణేష్ పాల్గొన్నారు.



# అక్రమ రవాణా చెక్ పెట్టేందుకు జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు

**ఏసీపీల పర్యవేక్షణలో ప్రతి చెక్ పోస్ట్ వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది**

**చెక్ పోస్టును తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్**

(ఖమ్మం క్రైం-విజయం న్యూస్)

అక్రమ రవాణా, అసాంఘిక కార్యకాలపాలకు చెక్ పెట్టేందుకు జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం రూరల్ మండల పరిధిలో గల వెంకటగిరి క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా వుంటూ ముందస్తు సమాచారంతో అక్రమ రవాణా ను కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా వుండటంతో పాటు అక్రమ స్మగ్లింగ్‌ను మాదక ద్రవ్యాలు, నిషేధిత ఉత్పత్తులు అక్రమ రవాణా నిరోధించడానికి ప్రతి చోట అనుమానాస్పద వాహనాల క్షుణ్ణంగా తనిఖీ చేస్తూన్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. విజబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచారంతో అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అవినాష్ కుమార్,టౌన్ ఏసీపీ గణేష్ పాల్గొన్నారు.


ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



## నష్టపోయిన రైతులను ఆదుకోండి

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (విజయం న్యూస్) :**

సత్తుపల్లి నియోజకవర్గంలో సంభవించిన పెనుగాలులతో కూడిన వర్షానికి నష్టం జరిగిన మామిడి ,మొక్కజొన్న తదితర పంటల రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హైదరాబాదు నందు ప్రగతి భవన్లో కలిసి కోరారు. చేతికొస్తున్న పంటలు పెనుగాలులు, వర్షం కారణంగా తీవ్రంగా నష్టం వాటిల్లిందని పంట నష్టం జరిగిన తీరును దెబ్బతిన్న పంట పొలాల ఫోటోలు వివరాలను ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకంతో సీతారామ ప్రాజెక్టు కొరకు సహకరించి నష్టపరిహారాన్ని పొందకు ముందే భూములను ఇచ్చిన సత్తుపల్లి మండల పరిధిలోని రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, యాతలకుంట గ్రామాలకు చెందిన నిర్వాసిత రైతులకు ఆర్థిక శాఖ, ఇరిగేషన్ శాఖ లకు ఆదేశాల ఇచ్చి పరిహారాన్ని సత్వరంగా అందించాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ కి ఆదేశాలు ఇచ్చి త్వరితగతిన పనులను పూర్తి చేసి నీరు అందించే విధంగా చూడాలని కోరారు.

## సత్తుపల్లి నియోజకవర్గంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (విజయం న్యూస్) :**



అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గంలో అన్నిచోట్ల ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. హైదరాబాదులో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వేడుకల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొంటున్నట్లుగా, నియోజకవర్గంలో మండలాలలోని నాయకత్వం అన్నిచోట్ల ఘనంగా నిర్వహించాలన్నారు. దేశానికి వారు చేసిన సేవలకు నిదర్శనంగా ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి వారికి నివాళులర్పించాలన్నారు.

## కల్లూరిగూడెం సొసైటీ ఆధ్వర్యంలో ప్రమాద బీమా చెక్కు పంపిణీ

**(కూసుమంచి -విజయం న్యూస్)**



కూసుమంచి మండలం లోని కల్లూరిగుడెం సొసైటీ సభ్యులైన రైతులు ఇటీవలే మరణించగా వారి కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కులను సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ అందజేశారు.మండలంలోని హీరామన్ తండ కు చెందిన అజ్మీర బాలాజీ(52)అనే రైతు వ్యవసాయ పనులు ముగించుకోని తన స్వగృహానికి చేరుకోగానే ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై మరణించడం జరిగింది.కావున ఈ రైతుకు జీఎల్ఐసీ ఇన్సూరెన్స్ ద్వారా రూ.50,000, పీఏఐఎస్ఇ న్సూరెన్స్ ద్వారా రూ.1,00,000లు మొత్తంగా రూ.1,50,000 చెక్కును కల్లూరిగుడెం సొసైటీ అధ్యక్షులు వాసంశెట్టి వెంకటేశ్వర్లు ద్వారా మృతిని భార్య అజ్మీర విజయకి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ లోని అప్పుదారులందరు సకాలంలో వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేయించుకొని వడ్డీ రాయితీ,సాధారణ బీమా,ప్రమాద బీమా,రుణ మాఫీ వంటి పథకాలకు అర్హులు కావాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఇంఛార్జి సెక్రటరి నారోజు చంద్ర శేఖర్, మూడు గన్య రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం తహసీల్దార్‌పై సస్పెన్స్ వేటు

### అక్రమాలకు పాల్పడ్డ తహసీల్దార్ పై వేటు వేసిన కలెక్టర్ అనుదీప్

### అక్రమార్కుడి పై కలెక్టర్ కన్నెర్ర చేశారు

### విధుల పట్ల నిర్లక్ష్యం, నిర్లిప్తత వహించి

**(దుమ్ముగూడెం/భద్రాద్రి కొత్తగూడెం- విజయం న్యూస్)**




భూమి బదలాయింపు లో అక్రమాలకు పాల్పడి చట్టం ఉల్లంఘిస్తూ గిరిజనేతరులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసిన అంశంపై దుమ్ముగూడెం తహశీల్దార్ కె.చంద్ర శేఖర్ రావును విధుల నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ సస్పెండ్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్ర శేఖర్ రావును సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దుమ్ముగూడెం మండలంలో 18 మంది గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయడంతో గతంలో తహసీల్దార్ పై ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఫిర్యాదులు చేయడం జరిగిందని చెప్పారు. ఏజన్సీలో అమలులో ఉన్న చట్టాలను కాలరాసి తన ఇష్టానుసారంగా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేసినందున ఈ చర్యలు చేపట్టారు. ఎజన్సీ చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులకు పట్టాలు జారీ చేసి, తిరిగి ధరణిలో అర్హులైన వారికి పట్టాలు జారీ చేయుటకు పునరుద్ధరణ చేయాలని సిఫారసు చేయడం జరిగిందని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకాలు జారీ లో జరిగిన అవకతవకలపై తహశీల్దార్ కె చంద్ర శేఖర్ రావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చునని ప్రాథమికంగా నిర్ధారణ చేశారు. సర్వీస్ రూల్స్ 8లోని ఉప నిబంధన (1)(ఏ) ద్వారా అధికారాలను అమలు చేయడంలో టి.ఎస్.సి.ఎస్ రూల్స్ 1991 ఉత్తర్వులు ప్రకారం అతనిని సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసిన చంద్ర శేఖర్ రావు ను భద్రాచలంను భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని, సస్పెన్ అమలులో ఉన్న కాలంలో అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్లుటకు అనుమతి లేదని కలెక్టర్ ఆదేశించారు.

# గిరిజన బిడ్డలకు అండగా పువ్వాడ అజయ్



**(ఖమ్మం-విజయం న్యూస్):**

ఎన్ఎస్పి కార్యాలయం గిరిజన భవనం నందు జరిగిన గిరిజన సంఘాల సమన్వయ సమావేశానికి సేవలాల్ సేన ఖమ్మం నగర అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకూడోత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో 33 తెగల గిరిజనుల కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ కృషితో గిరిజన భవనం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవనం నిర్మాణం అయిన తర్వాత దాంట్లో వంటశాల, భోజన శాల, మూత్రశాల పార్కింగ్ తదితర పెండింగ్ పనులు కూడా పూర్తి చేసుకోవడం కోసం 03-04-2023న రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఒక రూ. కోటి మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం చూపిస్తున్న ప్రేమానురాగాలకు రుణపడి ఉంటామని తెలియజేస్తూ గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్, ఐక్యవేదిక, గిరిజన సమైక్య, గిరిజన సంఘం, సేవలల్ సేన, ఆల్ ఇండియా బంజారా సంఘం నాయకులు, రవిచంద్ర చౌహన్, బానోత్ రంజిత్ నాయక్, మత్రు నాయక్, అనిత భాయ్, సీనియర్ బంజారా నాయకులు బానోత్ రాజు నాయక్, మంగిలాల్ నాయక్, బోడ వీరన్న, బోడ రమేష్, భూక్య రామకృష్ణ, వకీల్ రాందాస్, బానోత్ బస్కినాయక్, సేవలాల్ సేన మహిళ అధ్యక్షురాలు బానోతు ప్రమీల భాయ్, టిటిఎఫ్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్, బాల్ నాయక్, లాల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను రక్షించిన ఉపాధ్యాయులు

**(కూసుమంచి-విజయం న్యూస్)**



మండలంలోని చౌటపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటారు. మంగళవారం ఉదయం ఖమ్మం నుంచి కారులో బయలుదేరిన ఉపాధ్యాయులు హైవేపై వస్తుండగా లోక్య తండా సమీపంలో నాగయ్య గూడానికి చెందిన గణేష్ బైక్ కు కుక్క అడ్డు రావడంతో కిందపడి తీవ్ర గాయాలు అయినాయి. ద్విచక్ర వాహనం కొంత దూరం దూసుకెళ్లింది. ఎవరు స్పందించి ముందుకు రాకపోవడంతో వెంటనే అప్రమత్తమైన ఉపాధ్యాయులు నరేందర్, వీరేంద్ర, విజయలక్ష్మి, జయశీల అతన్ని లేపి సపర్యలు అందించి ధైర్యం చెప్పారు. వెంటనే తమ కారులో కూసుమంచికి తీసుకువచ్చారు. వస్తూ వస్తూనే డాక్టర్ని అందుబాటులో ఉంచాలని సీఆర్పీ జాఫర్ కి సమాచారం అందించారు. ఆ సమయంలో కూసుమంచిలో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో వెంటనే 108 వాహనానికి ఫోన్ చేసి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. ఉపాధ్యాయుల మానవత్వాన్ని పలువురు అభినందించారు.

# ఇండ్ల స్థలాలు సాధించేవరకు ఉద్యమాలు ఉధృతం

**సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు భారతి**

**సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయం ముట్టడి**

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (విజయం న్యూస్ ):**

ఇండ్లు లేని పేద ప్రజలకు ప్రభుత్వం ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇప్పించే వరకు సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సిపిఐ(ఎం) మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు, తెలంగాణ రాకముందు నుంచి అప్పటి ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటివరకు ఇండ్లు లేని పేదలు అధికారులతో విన్నవించుకుంటున్న వస్తూనే ఉన్నారు, ఇప్పటివరకు పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు, తెలంగాణ వచ్చాక టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి




తొమ్మిదేళ్లు కావస్తున్న ఇప్పటివరకు పేదల ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆలోచన ఉంటే ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలాలు ప్రతి గ్రామంలో ఉన్నాయన్నారు, ఉదాహరణకు సత్తుపల్లి మండల పరిధిలోని తుంబూరు, గంగారం, గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఎకరాల కోద్దీ ఉన్నాయన్నారు, అయినా అధికారులు స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు, లేకుంటే సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి ఆక్రమిస్తారని హెచ్చరించారు, పార్టీ మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, సుమారుగా 47ల క్రితం నుంచి కాంగ్రెస్, తెలుగుదేశం , హయంలో పేదలకు కట్టించిన ఇల్లు శిథిలా వ్యవస్థలో నివాసయోగ్యంగా లేకకుండా పోయాయి అన్నారు, అనంతరం తాసిల్దార్ శ్రీనివాసరావు వినతిపత్రం అందించారు, ఈ కార్యక్రమానికి ముందు సుమారు 250 మందితో భారీ ప్రదర్శనగా తాసిల్దార్ కార్యాలయం చేరుకున్నారు, ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో చీపులపాటి కుమారస్వామి, ముత్తిని శ్రీను ,బొచ్చెర్ల రవి, విష్ణు వాసు, కంభంపాటి రామకృష్ణ, నరేష్, సాంబయ్య ,శ్రీకాంత్, ఏసు మణి, సుమారు 250 మంది పాల్గొన్నారు.

## ఆశాజనకంగా మిర్చి ధర

**ఏన్కూరు, ఏప్రిల్ 4 (విజయం న్యూస్)**

ఈ ఏడాది మిర్చి ధర ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం క్వింటా మిర్చి ధర 23 వేల రూపాయల వరకు పలుకుతున్నది. గత ఏడాది ఇదే సమయంలో కింటా మిర్చి ధర 15 వేల రూపాయలు మాత్రమే పలికింది. మండలంలో సుమారు ఎనిమిది వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. తెగుళ్లు, అకాల వర్షాల వల్ల కొంతమంది రైతుల మిర్చి పంట దెబ్బతిన్నది. ఇక తాలుమిర్చి ధర గత ఏడాది తొమ్మిది వేల రూపాయలు ఉండగా ఈ ఏడాది 15 వేల రూపాయల వరకు పలుకుతున్నది. సన్న రకం మిర్చి ధర తాలు మిర్చి ధర గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువగా పలుకుతుండడంతో రైతుల్లో ఆశలు మొలకెత్తాయి.

## ప్రజల దీవెనలతో విజయం సాధిస్తాం..

**ములుగు/వాజేడు/ఏప్రిల్ 4(విజయం న్యూస్):**

రాబోయే ఎన్నికల్లో భారాసా పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ఖమ్మం మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. వాజేడు మండల కేంద్రంలోని రెండు పడకల గది ఇండ్ల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు పెనుమల్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో బాలసాని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ అభివృద్ధి పథంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నూగురు మార్కెట్ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి సోమిడి నర్సయ్య, వెంకటాపురం జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.




## ముత్యాల తలంబ్రాలు పంపిణీ ప్రారంభించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (విజయం న్యూస్ ):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ముత్యాల తలంబ్రాల పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మంగళవారం డిపో కార్యాలయంలో ప్రారంభించారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ 116 రూపాయలకే ఇంటి వద్దకు ముత్యాల తలంబ్రాల పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి డిపోలో విజయవంతమైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ముత్యాల తలంబ్రాలు సత్తుపల్లి డిపోకు చేరుకోవడంతో డిపో లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం లాంఛనంగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు మంగళవారం నుండి డిపో పరిధిలో ముత్యాల తలంబ్రాలు బుక్ చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. ముత్యాల



తలంబ్రాలు బుకింగ్ విషయంలో సత్తుపల్లి డిపో అగ్రస్థానంలో ఉన్నదని వారు వివరించారు. బుక్ చేసుకున్న భక్తులందరికీ నేటి నుండి పంపిణీ చేయనున్నట్లు డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, ఆఫీస్ సూపర్డెంట్ జయరాజు, లాజిస్టిక్ ఎగ్జిక్యూటివ్ ఎస్.కె మునీర్ పాష ,ఏ డి సి సుబ్బారావు, ఆఫీసు సిబ్బంది డి ఎస్ రావు, మోహన్ బాబు, బి.యన్ రావు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (విజయం న్యూస్):**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో రెండో రోజు జంతర్మంతర్ వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు, నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీ కులాల డిమాండ్స్ పరిష్కారం కోసం ఆర్ కృష్ణయ్య,



అలుపెరగని పోరాటం చేస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే పార్లమెంట్లో బీసీ బిల్లును పెట్టి చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉద్యోగుల ప్రమోషన్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, త్వరలో చేపట్టబోయే జన గణంలో కులగలను చేపట్టాలని బీసీ లకు సంబంధించినటువంటి అనేకమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఢిల్లీ ఇంచార్జ్ కర్రీ వేణుమాధవ్, యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ ,బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి ,విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భూపేష్ సాగర్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాచారి, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వైస్ ఎంపీపీ

**అశ్వాపురం, ఏప్రిల్ 4: (విజయం న్యూస్)**

భద్రాది కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తోకల వెంకటేశ్వర్లు కుమారుడు గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యతో సోమవారం నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మంగళవారం అశ్వాపురం వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యుల కు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు, అశ్వాపురం గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి కిరణ్, డేవిడ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## ఆరోగ్యకరమైన హృదయానికి డాన్స్ దోహదపడుతుంది

**విశ్వశాంతి నృత్యోత్సవంలో సత్తుపల్లి ఏసీపీ రామనుజం**

**విశ్వశాంతిలో అలరించిన నృత్యోత్సవం**

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (విజయం న్యూస్) :**

డాన్స్ ఆనందాన్ని , ఉత్సాహాన్ని పెంచి డిప్రెషన్ తగ్గిస్తుంది. డాన్స్ వలన ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుంది. శరీర కదలికలు కారణంగా బరువు తగ్గి పనితీరు మెరుగుపడుతుంది. తద్వారా రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుందని సత్తుపల్లి ఏసిపి రామానుజం అన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో డాన్స్‌లో శిక్షణ పొందిన 150 మంది విద్యార్థుల చేత మంగళవారం "నృత్యోత్సవం" జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఏసిపి రామానుజం ముఖ్యఅతిథిగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏసిపి మాట్లాడుతూ విశ్వశాంతిలో విద్యార్థులకు చదువుతోపాటు శారీరిక, మానసిక ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని కలిగించే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి డాన్స్ దోహదపడుతుందన్నారు. డాన్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మ గౌరవం, క్రమశిక్షణ, మానవ సంబంధాలు, శ్వాస పనితీరు మెరుగుపడతాయన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ, డాన్స్ మాస్టర్లు గణేష్, మంజూష, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న దయానంద్ దంపతులు

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (విజయం న్యూస్) :**

సత్తుపల్లి మండలం పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకపోడు ఆధ్వర్యంలో వచ్చే ఆదివారం నాడు జరగనున్న శ్రీ పెద్దమ్మ తల్లి జాతర , అన్నప్రసాద వేడుక కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా



దయానంద్ డాక్టర్ మట్టా రాగమయి దంపతులను ప్రత్యేకంగా వారి ఇంటికి వచ్చి ఆహ్వానించి శ్రీ పెద్దమ్మ తల్లి తుంబూరు ఆదివాసీ నాయకపోడు ఉత్సవ కమిటీ వారు అనంతరం శ్రీ పెద్దమ్మ తల్లికి పసుపు, కుంకుమ, గాజులు, చీర సమర్పించిన మట్టా కుటుంబ సభ్యులు..